జగనన్న వల్లే ఇంటింటా సంక్షేమం


మా నమ్మకం నువ్వే కార్యక్రమంలో పాల్గొన్న కన్వీనర్లు


మల్లవరంలో మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్న దృశ్యం

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో లబ్ధిదారుల ఆనందం

పాయకరావుపేట : మండలంలో గల ఆయా గ్రామాల్లో ముమ్మరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, ప్రభుత్వ విధానాలను వివరిస్తూ నాయకులు, సచివాలయ కన్వీనర్లు ప్రచారం నిర్వహిస్తున్నారు. జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్నారు. ఆదివారం అరట్లకోట, శ్రీరాంపురం, ఎస్.నర్సాపురం గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానం, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు, లబ్ధిదారులు అభిప్రాయాలు నేరుగా తెలుసుకుంటున్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు లబ్ధి పొందినట్టు జనం ఆనందం వ్యక్తం చేశారు. ఆయా వ్యక్తుల అనుమతితో ముఖ్యమంత్రి ఫొటోతో కూడిన స్టిక్కర్లను లబ్ధిదారుల ఇంటికి అంటిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో సచివాలయ మండల కన్వీనరు బొలిశెట్టి శ్రీను, సచివాలయ కన్వీనర్లు అప్పారావు, తూము రమణ, గణశీల, రాజుబాబు, గొర్ల లక్ష్మి, బాలాజీ, బోడపాటి గోవిందు, నారాయణమ్మ, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని మల్లవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ పిన్నంరాజు వాసు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కందిపల్లి శ్రీనివాసరావు, చందక శివ, బత్తిన పెద రమణ, చందక బాబ్జి, చోడపల్లి రమణ, చల్లా సూరిబాబు, ధూళి గోపాలం పాల్గొన్నారు. దోసూరులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, ఎంపీటీసీ రాజాన పద్మజ, రాజాన అప్పారావు, లాలం శ్రీను, రాజాన విజయ్, ప్రసన్న, నేతల శ్రీను, గండి శ్రీదేవి, సన్యాసిరావు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు



నక్కపల్లి : ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మరో ఐదేళ్లు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని 175 స్థానాల్లోను గెలిపించుకుని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు కోరారు. ఆదివారం ఆయన నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేసిన ఘనత ఒక్క జగనన్నకే దక్కిందన్నారు. గతంలో తాను టీడీపీలో ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు కూడా ఎన్నికల హామీలు ఈ విధంగా అమలు చేయలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కరోనా కష్టకాలంలో ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ప్రజల కోసం ప్రకటించిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. ఎన్నికలు మరో ఏడాదిలో జరగబోతున్నాయన్నారు.

ప్రభుత్వం మారితే సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. సచివాలయ సేవలు అటకెక్కుతాయన్నారు. ఇంటికి తెచ్చి ఇస్తున్న పింఛను కోసం మళ్లీ పంచాయతీలు, ఉద్యోగుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. అవ్వాతాతలు నెల నెలా ఇచ్చే పింఛను కోసం రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. ఈ పరిస్థితి రాకూడదంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే


మెలిపాక ఎస్సీ కాలనీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

మునగపాక : ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మెలిపాక సచివాలయ కన్వీనర్ గుంట్ల అప్పారావు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన మెలిపాక ఎస్సీ కాలనీలో గృహ సారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఐదు ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయడంతోపాటు గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి తేడా గుర్తించి వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎంగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతపై అప్పారావు వివరించారు. అలాగే మిస్డ్‌కాల్ ఇప్పించి ప్రభుత్వానికి మద్దతుగా ప్రచారం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మంచి జరుగుతుందన్నారు. టీడీపీ కల్లబొల్లి కబుర్లకు మోసపోరాదన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

రాంబిల్లి: మండలంలో పలు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జోరుగా సాగుతుంది. పంచదార్లలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ ధూళి నాగరాజు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందన్నారు. గోకివాడలో సర్పంచ్ నీరుకొండ శారద, ఎంపీటీసీ అల్లవరపు బాబ్జి, వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారపురెడ్డి గోవిందరావు, నందవరపు రాఘవరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు


కైలాసపట్నంలో సమాధులను దర్శిస్తున్న క్రైస్తవులు

నక్కపల్లి : ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. నక్కపల్లి, నెల్లిపూడి, దేవవరం, ఉద్దండపురం, చినదొడ్డిగల్లు, చినతీనార్ల, వేంపాడు, నామవరం, గొడిచర్ల, గునిపూడి, ఉపమాక తదితర గ్రామాల్లో చర్చిలలో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఏసుక్రీస్తు బోధనలు సమస్త మానవాళికి ఆదర్శనీయమన్నారు. పాపులను శిక్షించడం కోసం, మానవకోటిని రక్షించడం కోసం క్రీస్తు ప్రభువు ఎంతో త్యాగం చేశారని మత పెద్దలు వివరించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్థనా గీతాలు ఆలపించారు.

కోటవురట్ల : మండలంలో ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు తమ ఆత్మీయుల సమాధులను దర్శించి ప్రార్థనలు చేశారు. మరణాన్ని జయించడానికి ప్రతీకగా ఈస్టర్‌ను జరుపుకొంటారు. ఏసుక్రీస్తు మరణించిన మూడవ రోజున పునరుత్థానం చెందారని, ఆ రోజును ఓ గొప్ప సుదినంగా క్రైస్తవులు ప్రార్థనలు చేసి సంతోషాన్ని పంచుకుంటారు. ఈ సందర్భంగా కేకేబీ చర్చి, బెతస్థా ప్రార్థనా మందిరాలలో ప్రార్థనలు చేశారు.

ఎస్.రాయవరం : మండలంలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లో సంఘ కాపరులు క్రైస్తవ సోదరులతో కలిసి పితృ దేవతల సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు.

నేడు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

మునగపాక : మునగపాక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం మధ్యాహ్నం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు హాజరవుతారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు కార్యక్రమానికి హాజరు కావాలని రవికుమార్ కోరారు.

హనుమాన్ శోభా యాత్రకు పయనం


శ్రీహనుమాన్ శోభాయాత్రకు బయలుదేరిన భక్తులు

పాయకరావుపేట : అనకాపల్లిలో జరిగే శ్రీ హనుమాన్ శోభాయాత్రకు పట్టణం నుండి పలువురు హనుమాన్ భక్తులు బయలుదేరి వెళ్ళారు. ఆదివారం అనకాపల్లిలో గల శ్రీ సూర్యానారాయణ మందిరం వద్ద జరుగుతున్న హనుమాన్ శోభా యాత్రలో పాల్గొనడానికి హనుమాన్ భక్తులు మోటారు బైక్ లపై బయలుదేరారు. వికాస తరంగణి ప్రతినిధి చిక్కాల శ్రీనుతో పాటు పలువురు శోభాయాత్రకు తరలివెళ్లారు.

గండి పూడ్చివేతకు చర్యలు

రాంబిల్లి: మేజర్ శారద నదిపై రజాల సమీపంలో నిర్మించిన తాత్కాలిక కల్వర్టు గండిని పూడ్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఏటా ఇక్కడ తాత్కాలిక కల్వర్టును నిర్మిస్తుంటారు. అయితే నీటి ఉధృతికి గండి పడుతుంది. ఈ ఏడాది ఇదేవిధంగా నిర్మించిన కల్వర్టుకు ఇటీవల నదిలో నీరు ఉధృతి పెరగడంతో గండి పడింది. ఈ కల్వర్టును రూ.1.50 లక్షలతో నిర్మించారు. పెదకలవలాపల్లి, వై.లోవ గ్రామాల రైతులు ఈ నదికి ఆవల ఉన్నాయి. ధాన్యం, అపరాలు సహా గడ్డిని తరలించేందుకు ఈ కల్వర్టు అవసరం. అంతేగాక మండల కేంద్రం రాంబిల్లి, నియోజకవర్గం కేంద్రం యలమంచిలి ల మధ్య ఈ మార్గంలో ప్రయాణిస్తే దూరం సగానికి తగ్గుతుంది. ఈ నేపథ్యంలో సుదీర్ఘకాలంగా ఇక్కడ వంతెన నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అయితే వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో తాత్కాలిక కల్వర్టులు నిర్మించుకోవాల్సి వస్తుంది. నీటి ఉధృతి కారణంగా పడిన గండి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు తెలిపారు. ఈ వారంలోనే ఈ గండిని పూడ్చి రాకపోకలు పునరుద్ధరిస్తామన్నారు.

ఈ రోడ్డు బాగు చేయరూ..


కొడవటిపూడిలో మెయిన్‌రోడ్డు

కోటవురట్ల: కొడవటిపూడిలోని మెయిన్‌రోడ్డు సుమారు ఎనిమిదేళ్లుగా అధ్వాన స్థితిలో ఉంది. రోడ్డును ఆనుకుని ఎగువ కొండపై చాలామంది ఇళ్లు నిర్మించుకున్నారు. వీటికి డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో చిన్నపాటి వర్షానికే రోడ్డుపైకి చేరుతోంది. పెద్ద వర్షం వస్తే ఉధృతంగా నీరు ప్రవహించడం వల్ల రోడ్డు చిద్రమవుతోంది. పెద్ద పెద్ద గోతులు పడడంతో చెరువులా మారిపోతోంది. ఏడాది పొడవునా మురికి కూపంలా గోతులతో దారుణంగా ఉంటోంది. ఇదేరోడ్డులో తుని వెళుతుంటారు. ఎక్కువ జన సంచారం ఉండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని, ఎగువ ప్రాంతంలో నీరు పోయేలా శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

'క్రీడలకు వయసుతో సంబంధం లేదు'


టెన్నిస్ విజేత అప్పలస్వామినాయుడిని సత్కరిస్తున్న డీఆర్వో వెంకటరమణ

అనకాపల్లిటౌన్ : వయస్సుతో సంబంధం లేకుండా నిత్యం ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ అన్నారు. ఇటీవల భీమవరంలో జరిగిన టెన్నిస్ టోర్నమెంట్ విజేత విశ్రాంత ప్రిన్సిపాల్ విల్లూరి అప్పలస్వామి నాయుడుని స్థానిక జార్జ్‌క్లబ్ ఆవరణలో ఆదివారం సత్కరించి మాట్లాడారు. 75 ఏళ్ల వయసులో కూడా క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్న నాయుడు నేటి యువతరానికి ఆదర్శమని పేర్కొన్నారు. నిత్యం క్రీడలు ఆడేవారిలో రక్తప్రసరణ బాగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారులు డాక్టర్ చంద్రమౌళి, జాజుల రమేష్, నర్సింగరావు, ఆడాది దేవకి, మద్దాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సర్వసిద్ధి చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు


సర్వసిద్ధి చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేసిన ప్రాంతం

ఎస్.రాయవరం : సర్వసిద్ధి గ్రామంలో చెరువులో మట్టి అక్రమ తవ్వకాలను స్థానికులు అడ్డుకుని పోలీసులకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా మట్టి తరలించుకుపోవడం పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు. జగనన్న కాలనీలకు ట్రక్కు మట్టి కావాలన్నా అనుమతులు కావాలంటున్న అధికారులు మరోవైపు అక్రమంగా వందల ట్రక్కులు తరలించుకుపోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో మట్టి రవాణాను అడ్డుకుని పోలీసులకు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని విమర్శలు చేశారు. ఈ విషయంపై అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

ఆయుర్వేదంతో రోగాలకు చెక్


యోగా శిక్షణలో మాట్లాడుతున్న సుందర్‌రాజ్

అనకాపల్లిటౌన్ : ఆయుర్వేదంతో అత్యంత క్లిష్టమైన వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చని రాష్ట్ర ఆయుర్వేద పరిశోధనా సంస్థ డైరెక్టర్, వైద్యుడు పేరుమళ్ల సుందర్‌రాజ్ అన్నారు. స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో ఆదివారం విశ్వ ఆయుర్వేద పరిషత్, భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి దొరమనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన మాట్లాడారు. నొప్పులు కలిగించే అత్యంత క్లిష్టమైన వ్యాధుల నివారణ విధానాలను వివరించారు. లంబార్ స్పాండిలోసిస్, సెర్వికల్ స్పాండిలైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి నొప్పుల లక్షణాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అస్తవ్యస్తమైన జీవనశైలి, విపరీతమైన మానసిక ఒత్తిడి వలనే శరీరంలో మార్పులు జరిగి నొప్పులు మొదలవుతాయన్నారు. పరిశుభ్రమైన ఆహారం, సమయానికి భోజనం, నిద్ర, సూర్యోదయం కన్నా ముందు మేల్కొని శారీరక శ్రమ చెయ్యడం, మనసును ప్రశాంతంగా ఉంచడం ద్వారా నొప్పులు కలిగించే ఎన్నో వ్యాధులను నిర్మూలించవచ్చని సూచించారు. ఆరోగ్య ధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థలో ఈ నెల 15 నుంచి 21 వరకు ఉచిత ఆయుర్వేద యోగ శిక్షణా సప్తాహం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 29 నుంచి మే 1వ తేదీ వరకూ జీవన విద్య వర్క్‌షాప్‌లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు వీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల నరసింగరావు, పెంటకోట సుబ్రహ్మణ్యం, కోలపర్తి కన్నబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి


కరక శేషు

కశింకోట : అసెంబ్లీ నియోజక వర్గంలోని యాదవులను ఒక త్రాటిపైకి తీసుకువచ్చి వారి సంక్షేమానికి కృషి చేస్తానని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి కరక శేషు అన్నారు. మండలంలోని జమాదులపాలెం గ్రామానికి చెందిన శేషు సమితి అసెంబ్లీ అధ్యక్షునిగా ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పర్యటించి యాదవుల సమస్యలను తెలుసుకుని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


తోటాడలో మందులు అందజేస్తున్న దృశ్యం


రామయ్యపట్నంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక : తోటాడ ఓంకారం భవనం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి 246 మంది రోగులు హాజరయ్యారు. చర్మ వ్యాధి, సుగర్, గుండె వ్యాధులు అలాగే ఎముకలు, కీళ్ల నొప్పులు, దంత వైద్యం, స్త్రీల వైద్య నిపుణులు పైడిపతిరావు, మానస, గుండా సుధీర్, అనిల్‌కుమార్, స్వాతి తదితరులు ఈ శిబిరానికి సేవలందించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో రాజయోగాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు. శిబిరాన్ని సర్పంచ్ దొడ్డి మంగవేణి, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, వైఎస్సార్‌సీపీ నేత దొడ్డి బాలాజీ ప్రారంభించారు.

రామయ్యపట్నంలో...

ఎస్.రాయవరం: రామయ్యపట్నం గ్రామంలో అడ్డురోడ్డు ప్రవేటు ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సాధారణ, ఎములకు సంబంధించి వ్యాధులకు చికిత్సలు అందించారు. సుమారు 70 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరానికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వైబోయిన సత్తిబాబు సహాయ సహకారాలు అందజేశారు.


ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అడ్డురోడుల్లో ఉచిత వైద్య శిబిరం

ఎస్.రాయవరం : గ్రామాల్లో ఉన్న ప్రతి పేదవాడికి ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా బీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ పని చేస్తుందని ఆ ట్రస్టు అధినేత డాక్టర్ బంగారయ్య అన్నారు. ప్రతి ఆదివారం మాదిరిగా ఈ ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పలువురు రోగులకు వైద్య పరీక్షలు అందించారు. ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటఉరట్ల తదితర మండలాల నుంచి 270 మంది రోగులు వచ్చి వైద్య పరీక్షలు తీసుకున్నారు. డాక్టర్ బంగారయ్య వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

వ్యాయామంతో ఎముకలు దృఢం

అనకాపల్లిటౌన్ : నిత్యం వ్యాయామంతో శరీరంలో ఎముకలు దృఢంగా ఉంటాయని ఎముకల వైద్యుడు ఆళ్ల వసంతకుమార్ అన్నారు. స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎముకల వ్యాధిలపై ఆదివారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పౌష్టికాహార లోపం, శారీరక శ్రమ తగ్గడం తదితర కారణాలతో ఎముకలు దృఢత్వాన్ని కోల్పోతాయన్నారు. పరిశుభ్రమైన పాలు, పెరుగు, రాగిమాల్ట్ తీసుకోవడం ద్వారా శరీరంలో కాల్షియం స్థాయి పెరుగుతుందన్నారు. ఎముకలు దృఢంగా ఉంటే పెరాలసిస్ వ్యాధికి దూరంగా ఉన్నట్టేనని పేర్కొన్నారు. ఉదయం ఎండలో నడక లేదా వ్యాయమం కూడా ఎముకల దృఢత్వాన్ని పెంచుతాయన్నారు. 45 ఏళ్లు పైబడిన మహిళలు ఈస్ట్రోజన్ స్థాయిల నిర్వహణకు కోసం నిత్యం వ్యాయమం చేయాలని సూచించారు. అనంతరం డాక్టర్ వసంతకుమార్‌ను క్లబ్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యల్లపు సాంబశివ, కార్యదర్శి భీశెట్టి రామకృష్ణ, సీనియర్ సభ్యుడు, వైద్యుడు డీడీ నాయుడు, మద్దాల కూర్మారావు, నల్ల దేముళ్లు, కె.వి.గౌరీపతి, చవితిన నర్సింగరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు


హోమం చేస్తున్న దృశ్యం

రావికమతం: టి.అర్జాపురంలోని బాల వరసిద్ధి వినాయకుని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఆదివారం సంకష్టహర చతుర్థి సందర్భంగా పలువురి దంపతులతో అర్చకుడు లక్ష్మణరావు దూర్వాయుగ్మార్చన ప్రత్యేక పుష్పార్చన, విశేష సుగంధ ద్రవ్యాలుతో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.

రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి


రాజేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

అనకాపల్లి రూరల్ : సీపీఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి, తొలితరం కమ్యూనిస్టు నేత చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నేతలు ఆయన పోరాటాలు, సేవలను గుర్తుచేసుకున్నారు. వివిధ సమస్యలపై ఆయన చేపట్టిన ప్రజా ఉద్యమాలను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు వివరించారు. ఆయన ఆశయాల సాధనకోసం పార్టీ నేతలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ధైర్యశాలిగా వక్తలు పేర్కొన్నారు. సీపీఐ నాయకులు వియ్యపు రాజు, కోరిబిల్లి శంకర్రావు, కొండూరి రవీంద్ర రమణ, నరాలశెట్టి సత్యనారాయణ, సామాజిక హక్కుల వేదిక నాయకుడు పప్పుల ఈశ్వర్రావు, దొక్కరి మోహన్, జీవి రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రామయ్యపట్నంలో 'జగనన్నే మా భవిష్యత్తు'

ఎస్.రాయవరం : మండలంలో రామయ్యపట్నం గ్రామంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యేగొల్ల బాబూరావు తెలిపారు. గ్రామంలో లబ్ధిదారులతో మాట్లాడి వారి మాటల్లో సంతృప్తి చెందిన అంశాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు విధిగా హాజరు కావాలని సూచించారు.

పెదయాతపాలెంలో నేడు గడప గడపకు

రాంబిల్లి : లాలంకోడూరు సచివాలయం పరిధిలో గల పెదయాతపాలెం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు కోరారు.

540 మందికి ఉచిత కంటి పరీక్షలు


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం (అనకాపల్లి): బ్రాండిక్స్ అపెరల్ సిటీలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 540 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 15 మంది రక్తదానం చేశారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి విచ్చేసిన 353 మందికి కంటి అద్దాలు అందజేశారు. 109 మందికి మందులు అందజేశారు. 32 మంది కాటరాక్ట్ సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరైస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూలపేట అభివృద్ధికి సహకరించండి


పొక్లెయిన్‌తో తుప్పల తొలగింపు పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

మునగపాక : మూలపేట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు అన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామంలో రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన తుప్పల తొలగింపుతో పాటు శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు చేపట్టారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం


షటిల్ ఆడుతున్న క్రీడాకారులు

మునగపాక : క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం పెరుగుతుందని మన్నే హౌసింగ్ అధ్యక్షుడు కరుణాకరరావు అన్నారు. నాగవరంలో ఆదివారం అచ్చుతాపురం మండల ఫార్మా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన కబడ్డీ, షటిల్, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ప్రజల జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవాలంటే క్రమం తప్పకుండా శరీరానికి శ్రమ, వ్యాయాయం కావాలన్నారు. క్రీడలు కూడా ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

కల్యాణోత్సవాలు ప్రారంభం

మాడుగుల రూరల్: జాలంపల్లి పంచాయతీ శివారు పిట్టగెడ్డ భీమలింగేశ్వర స్వామి మహా మండలాభిషేకం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం ఆలయంలో ఆదిత్యాది నవగ్రహాలకు మహా మండలాభిషేకం నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ దాత బుద్దా రామవరప్రసాదు, నాగరాజేశ్వరి దంపతులు సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. సోమవారం స్వామివారి కల్యాణోత్సవాలతో కార్యక్రమం ముగుస్తుంది.

ఘనంగా గ్రామ దేవతల పండగలు

మాడుగుల రూరల్: గ్రామ దేవతలు పండగలు ఆదివారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కె.జె.పురం, సాగరం, సురవరం, ఘాట్ రోడ్డు గ్రామాల్లోని మోదకొండమ్మ ఆలయాల్లో భక్తులు ఒడ్డు పండగలు నిర్వహించారు. అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.